శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లొస్తూ.. రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి





**రాపూరు, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త** పిల్లలిద్దరికి జ్వరాలు రావడంతో చిన్నారులను ఆసుపత్రికి తీసుకువచ్చి ఇంటికి తీసుకువెలుతూ రోడ్డు ప్రమాదంలో తండ్రి,కుమార్తె మృతి చెందగా, కుమారుడు తీవ్ర గాయాలతో విషమ పరిస్థితులలో ఆసుపత్రిలోచికిత్స పోందుతున్న విషాద సంఘటన శనివారం రాపూరు మండలంలో జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా వున్నాయి. రాపూరు మండలం గుండవోలు గ్రామానికి చెందిన గంగోడి రాణా ప్రతాప్‌కు ఒక కుమార్తె,కుమారుడు వున్నారు. వీరి ఇద్దరికి జ్వరంగా వుండటంతో వారికి వైద్యం అందించే నిమిత్తం ఉదయం రాపూరుకుతీసుకువచ్చి చికిత్స అందించి మద్యాహ్నం 1 గంటకు తిరిగి స్వగ్రామమైన గుండవోలు వెలుతుండగా జాతియ రహదారి565పై ఏపూరు గ్రామం వద్ద కర్నాటక నుండి గూడూరు వెలుతున్న ఇన్నోవా వాహనం వేగంగా వచ్చి బైక్‌పై వెలుతున్న వారినిఢీకోట్టడంతో బైక్ ఎగిరి రోడ్డు పై నుండి కింద పడిపోయింది. దీంతో బైక్‌పై వున్న గంగోడి రాణా ప్రతాప్(37), ఆయనకుమార్తె గంగోడి వైష్ణవి(11), సంఘటనా స్ధలంలోనే మృతి చెందారు. కుమారుడు గంగోడి సిధ్ధార్ధాకు తీవ్రగాయాలు అవ్వడంతో హుటాహుటిన జాతియ రహదారి మెయింటెన్స్‌కు చెందిన అంబులెన్స్ భాదిత చిన్నారిని చికిత్స నిమిత్తంరాపూరు సామాజిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరులోనిఆపోలో ఆసుపత్రికి తరలించారు. సిద్దార్ధా ఆరోగ్య స్ధితి కూడా ఆందోళనా కరంగానే వున్నట్లు తెలిసింది. వైద్యం కోసంవెల్లి డాక్టర్ వద్దకు తీసుకోని భర్త,కుమారుడు, కుమార్తె బోజనానికి వస్తారని ఎదురు చూస్తున్న మృతుని బార్య రోడ్డుప్రమాదంలో భర్త చనిపోవడంతో పాటు, ఎంతో అపురూపంగా పెంచుకున్న కుమార్తె మృతి చెందడం, కుమారునికి తీవ్రగాయాలు అయ్యి ప్రాణాపాయ స్ధితిలో వుండటంతో మృతుని భార్య ఇంక తనకు దిక్కు ఎవరని, తాను ఎవరి కోసం బ్రతాకాలనిఅని చేస్తున్న రోదనలు చూపరులను కలచి వేస్తున్నాయి. బైక్‌ను ఢీకోన్న ఇన్నోవా వాహనానికి సంబందించిన డ్రైవర్,ఓనర్ సంఘటనా స్ధలం నుండి పరారైనారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపారు. పోస్టుమార్టం అనంతం మృత దేహాలను కుటుంభ సభ్యులకు అప్పగించారు. నిరుపేద కుటుంబం అయినవీరిని అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఐఐటీటీఎం స్కిల్ కాలేజ్‌ను సందర్శించిన డీఆర్‌డీఏ పీడీ

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా ఉపాధి కార్యాలయం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఐఐటీటీఎం స్కిల్ కాలేజ్‌ని కేవీ సాంబశివారెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డీఆర్‌డీఏ నెల్లూరు వారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన శిక్షణా కేంద్రాన్ని, హాస్టల్‌ను, యువతకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం టూర్ మేనేజర్, ఫెసిలిటీ మేనేజర్ మీటింగ్ కాన్ఫరెన్స్ మరియు ఈవెంట్ ప్లానర్స్ నందు శిక్షణలో ఉన్న యువత శిక్షణ మరియు వసతి సదుపాయాల నాణ్యతను పరిశీలించి అలాగే శిక్షణలో ఉన్న యువత అందరూ శిక్షణను పూర్తి చేసి అనంతరం ఐఐటీటీఎం వారు చూపించిన ఉపాధిలో చేరి భవిష్యత్తును ఆనందంగా చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ఇంకా ఎంతోమంది నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించి శిక్షణా కేంద్రంలో జాయిన్ చేయించాలని తెలియజేశారు. జేడీఎం పి.హైమావతి, వినీల్‌కుమార్, తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న పీజీటీపీఎస్ పోస్టు భర్తీకి ఈ నెల 7న ఇంటర్వ్యూలు



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నెల్లూరు నగరంలోని ఆటోనగర్‌లో ఉన్న గురుకుల పాఠశాల (మైనారిటీ బాలురు) ఖాళీగా ఉన్న పిజిటి ఫిజికల్ సైన్సు సబ్జెక్ట్ నందు ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేసేందుకు 2018 ఏపీడీఎస్సీ నోటిఫికేషన్ ప్రకారం తగు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్నామని నెల్లూరు జిల్లా కన్వీనర్ మరియు నెల్లూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి శనివారం సాయంత్రం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపల అభ్యర్థుల సర్టిఫికేట్స్ పరిశీలన జరుగుతుందని, అనంతరం డెమో నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు నెల్లూరు ఆటోనగర్ నందు గల ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (మైనారిటీ బాలురు) నెల్లూరు నందు హాజరు కావలెనన్నారు. సెలక్ట్ కాబడిన అభ్యర్థి 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధించవలసి ఉంటుందని ఆమె తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని, అలాగే ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు కోవిడ్ 19 నియమ నిబంధనలు విధిగా పాటించాలని ఆమె సూచించారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం





**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించివేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,ఇఓ జనార్ధన్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## మాలకొండ ఆదాయం రూ.9.7లక్షలు

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.9,71,567ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.6,950లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.26,520లు, వివాహాల నిర్వహణ వలన రూ.3,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.37,500 వాహనపూజల వలన రూ.3,260లు,ప్రత్యేకదర్శనం రూ.2,10,200లు, స్ధలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,200లు,రూముల అద్దెలు రూ.34,380లు,కవర్లు అమ్మకం వలన రూ.6,300లు, అన్నదానం నిమిత్తం రూ.2,63,852లు,లడ్డుప్రసాదం ద్వారా రూ.1,96,905లు విరాళాలు రూ.1,81,500లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. భక్తుల సౌకర్యాల ఏర్పాట్లును ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

## మోడీ కబడ్డీ పోటీలు ఈనెల 9న

**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ యువమోర్చా నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీల్లో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మోడీ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌సింగ్ శనివారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలు రూ.82వేల రూపాయల నగదు బహుమతులతో పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్, జూనియర్, ఉమెన్ విభాగాల్లో కబ్బడీ పోటీలు నిర్వహించి, మంచి ప్రతిభ కనపరచిన విజేతలకు ప్రోత్సాహక నగదు, బహుమతులు, జ్ఞానికలు, పతకాలు, ప్రశంసా పత్రాలతోపాటు రాష్ట్ర బీజేవైఎం వారు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు.8500650650, 8374337632 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

# పొగాకు, మద్యపానాలకు దూరంగా ఉండాలి



**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం** పొగాకు, మద్యపానాలను వాడకుండా, మంచి కల్తీ లేని ఆహారాన్ని తీసుకుంటే పూర్తిస్థాయిలో క్యాన్సర్ వ్యాధి సోకకుండా తమని తాము కాపాడుకోవచ్చని కలెక్టర్ కేవిఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీలో చక్రధర్‌బాబు, డీఎంహెచ్ఓ ఎం.పెంచలయ్య, జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్దానాయక్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ బ్యానర్లు, ప్లకార్డులను చేతపట్టి ర్యాలీని ఆసుపత్రి నుంచి కరంటు ఆఫీసు కూడలి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ జీవన విధానంలో మంచి ఆహారపు అలవాట్లతోపాటు ఎప్పటికప్పుడు ప్రాధమిక వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధిని ప్రాధమిక దశలో గుర్తించడం వైద్యం సులభమౌతుందన్నారు. ప్రపంచ దేశాలన్నింటినీ పట్టి పీడిస్తున్న క్యాన్సర్ మహమ్మారి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధి బారినపడి ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ఈ వ్యాధి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సామాన్య ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్సను ఉచితంగా అందిస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ రూ.12కోట్ల విలువైన క్యాన్సర్ వైద్య పరికరాలను జీజీహెచ్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఈ ర్యాలీని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేసిన గృహాలను ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. శనివారం హౌసింగ్ డేను పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోని జగనన్న కాలనీ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లేఅవుట్ల నిర్మాణ పనుల్లో లక్ష్యాలను నిర్దేశించి అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగాది నాటికి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్‌కుమార్, చంద్రయ్య, హౌసింగ్ కార్పొరేషన్ డీఈ దయాకర్, ఏఈలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈకెవైసీని త్వరితిగతిన పూర్తి చేయాలి



**వరికుంటపాడు, ఫిబ్రవరి 4 , ప్రభాతవార్త :** రబీ సీజన్‌లో ఈ క్రాఫ్ చేసిన ప్రతి పంటకు సంబందించిన రైతుల చేత త్వరితిగతిన ఈకెవైసీ పూర్తి చేయాలనీ జల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు వివిఎ లకు సూచించారు.శనివారం మండలంలోని భాస్కరాపురం, రామాపురం,తూర్పుకొండారెడ్డిపల్లి గ్రామములో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ క్రాఫ్ లో పంటలను నమోదు చేసినట్లే ఉన్నాయా అని సూపర్ చెక్ క్రింద జెడిఎ సుధాకర్‌రాజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరైన ఈ పంట నందు నమోదు కాక పోతే వెంటనే నమోదు చేయించుకోవాలనీ తెలిపారు.వివిఎలు రైతు భరోసా కేంద్రాలలో ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలనీ ,పిఎం కిసాన్ ఈకెవైసీ ని అర్హులైన ప్రతి రైతు కి చేయించాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో జెడిఎ ఆఫీస్ ఎడిఎ నర్సోజిరావు,ఎఓ కిరణ్,వివిఎలు వెంకటేశ్వర్లు ,అనుహ్య,చంద్రశేఖర్,రైతులు పాల్గొన్నారు.

అంతా గోప్యమా జరిగిన పర్యటన : జిల్లా స్థాయి అధికారి వరికుంటపాడు మండలంలో పర్యటిస్తే ,ఆ పర్యటన అంతా గోప్యంగా సాగడం వెనుక కారణాలు తెలియరావడం లేదు.గతం లో ఈ క్రాఫ్ నందు ఎలాంటి పంటలు వేయకుండానే వివిఎ లు పంటలు వేసినట్లు చూపి,తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయినట్లు పంట నష్టం అందించడంలో భారీ అక్రమాలకు పాల్పడినట్లు అభియోగాలు ఉన్నాయి.అయితే ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారి పర్యటించారా ,అందుకే ఆ పర్యటనను గుట్టు చప్పుడు కాకుండా నామ మాత్రంగా పంటల ఈక్రాఫ్ ను పరిశీలించిపోయారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

## ఎరువులు ఇవ్వడం లేదంటూ రైతుల ఆందోళన



**ఆత్మకూరు,ఫిబ్రవరి4ప్రభాతవార్త:** ఆత్మకూరులోని గ్రోమోర్ ఎరువుల షాపు ఎదుట శనివారం రైతులు ఆందోళన చేశారు. మూడురోజులుగా ఎరువుల షాపుల చుట్టూ తాము తిరుగుతున్నా సర్వర్ లేదంటూ ఎరువులు ఇవ్వడం లేదని రైతులు ఆందోళన చేశారు.స్పందించిన గ్రోమోర్ నిర్వాహకులు రైతులకు యూరియాను అందించారు. వీరికి మద్దతుగా సిపిఎం రైతు సంఘం నాయకులు లక్కు ప్రసాద్, టిడిపి మాజీ వైస్‌చైర్మెన్ చంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కోనలో నృసింహుని పుష్పయాగానికి అంకురార్పణ



**పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి 04 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పుష్ప యాగానికిఅంకురార్పణ నిర్వహించారు. ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి వివిద రకాలైన పుష్పాలతో స్వామివారికి పుష్పయాగాం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు వేదమంత్రాలలో పుష్పయాగానికిఅంకురార్పణ నిర్వహించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు,పెరుగు,నెయ్యి, తేనే, చందనం, కుంకుమ, పసుపు, కొబ్బరినీరు, వివిధ రకాలైన సుగంధ ద్రవ్యాలు, పలు రకాలైన పండ్లరసాలతో ప్రత్యేకంగా అభిషేకం(స్నపన తిరుమంజనం) నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటకువేద పండితులచే స్వామి,అమ్మవార్లుకు వివిధ రకాలైన పుష్పాలతో ప్రత్యేకంగా పుష్పయాగం నిర్వహించనున్నట్లుఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, సహాయక కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారి పుష్పయాగాన్ని తిలకించి, స్వామి వారి కృపా కటాక్షములకు పాత్రులు కావాలని వారు కోరారు.

## నా రాజకీయ పయనం ఎమ్మెల్యే శ్రీధర్ అన్నతోనే - మద్దతు తెలిపిన నెల్లూరు మేయర్



నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: నెల్లూరు ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఉదయం జరిగిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మేయర్ స్రవంతి జయవర్ధన్ పాల్గొని ఆమె మాట్లాడుతూ తన రాజకీయ ప్రయాణం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నతోనేనని బహిరంగంగా తేల్చి చెప్పారు. మా రూరల్ ఎమ్మెల్యే కోరితే నేను తక్షణమే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అలాగే తన భర్త విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి అండగా నిలిచారన్నారు. ఆ తరువాత కార్పొరేటర్ టికెట్ ఇచ్చి నా గెలుపు ఆయన భుజాలపై వేసుకుని కార్పొరేటర్‌ను చేశారు. నెల్లూరు మేయర్ పదవి రిజర్వేషన్‌లో తనకు వచ్చేలా సాయపడ్డారని, అలాంటి మా శ్రీధర్‌రెడ్డి అన్నను తాను ఎప్పటికీ వదిలిపెట్టబోమని విలేకరుల సమావేశంలో చెప్పారు. అలాగే తాము ఎప్పటికీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెంటే ఉంటామన్నారు. ఆయన రాజీనామా చేయాలని కోరితే నేను వెంటనే తన పదవికి రాజీనామా చేస్తానని, బాధతో కాదు సంతోషంగా తన పదవికి రాజీనామా చేస్తానని మేయర్ పొట్లూరి స్రవంతి తెలిపారు.

**నాకు ఫోన్‌లు చేయొద్దు...**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కాకుండా, పార్టీతోనే ఉండాలని తనకు చాలా మంది ఫోన్‌లు చేస్తున్నారని, వారందరూ ఇకపై తనకు ఫోన్‌లు చేయొద్దని, బహిరంగంగానే తాను కోటంరెడ్డి వర్గంలో ఉన్నానని, ఉంటానని చెబుతున్నానని మేయర్ స్రవంతి జయవర్ధన్ స్పష్టం చేస్తూ కాస్త గట్టిగానే అధిష్టానానికి, ఆమెకు ఫోన్‌లు చేసే వారందరికీ సున్నితంగా జవాబిచ్చారు.

## బహుజనులు ఐక్యంతో రాజ్యాధికారం సాధించాలి



**సైదాపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** దళిత, బహుజనులంతా ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం సాధించాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షుడు దేగా రవి రాఘవేంద్ర పిలుపునిచ్చారు. బహుజనులంతా ఒక్కటిగా ఉండాలనే ఉద్దేశంతో ప్రారంభమైన చైతన్య రథయాత్ర సైదాపురం మండలంలో శనివారంతో ముగిసింది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో బహుజనుల చైతన్య రథయాత్ర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దేగా రవిరాఘవేంద్ర మాట్లాడుతూ బహుజనుల సమస్యలను అన్ని విధాలుగా వారిని అభివృద్ధి చేసేందుకు ఈ చైతన్య రథయాత్ర ప్రారంభించడం జరిగిందని, ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. మన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి మన బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్, ఇతర కులాల్లోని పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి సామాజిక హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించాలన్నారు. గ్రామాల్లో పేద ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు వేగూరు విజయ్‌కుమార్, పోట్టేళ్ల పెంచలయ్యయాదవ్, వెంకటేశ్వర్లు, ఉద్దాల మణికుమార్, సర్వేపల్లి మురళీ, గూడూరు గోపాల్, కోడూరు వెంకటేశ్వర్లు, ఇండ్ల కుమారి, లేబాకు వెంకటరమణ, కనుపూరు మస్తాన్, కుంచం సుబ్రహ్మణ్యం, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాస్తిక మేళా మహాసభలు కరపత్రాలు ఆవిష్కరణ




**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** శనివారం ఉదయం పది గంటలకు అంబేద్కర్ బొమ్మ వద్ద గుంటూరు జిల్లా మంగళగిరి మండలం, నిడమర్రు గ్రామంలో జరగబోయే 31వ జాతీయ నాస్తిక మేళా మహాసభలకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాచపాళెం రఘు, నారాయణమ్మ, జయరాములు, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఆధ్వర్యంలో పెరటికోళ్ళు పంపిణీ



**అనంతసాగరం, ఫిబ్రవరి4ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం వెంకటరమణరావ్ ఆధ్వర్యంలో శనివారం మండలాధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ, గ్రామ సర్పంచ్ బొర్రా శోభలు పెరటి కోళ్ళను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండలాధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ మాట్లాడుతూ వెలుగు ఆధ్వర్యంలో పెరటికోళ్ళను పంపణీ చేయడం శుభపరిణామమన్నారు. పెరటికోళ్ళద్వారా లాభాలను పెంపొందించుకోవచ్చున్నారు. ఏపిఎం వెంకటరమణరావ్ మాట్లాడుతూ మండలంలో వందయూనిట్లు పెరటికోళ్ళు పంపిణీ చేశామని, పెరటికోళ్ళు మంచి పౌష్టికాహారం అని ఆయన అన్నారు. పెరటికోళ్ళు కావాల్సినవారు వెలుగు కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు లత, విఒఎలు పాల్గొన్నారు.

## ప్రజల్ని ఇబ్బందిపెట్టే పద్ధతులు మార్చుకోకపోతే ఇబ్బందులు పడతారు



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రజల్ని ఇబ్బందులు పెట్టే పద్ధతులు మార్చుకోకపోతే అధికారులు ఇబ్బందులు పడతారని టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. లబ్దిదారుడికి పెన్షన్ నిలుపుదలపై మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం టిడిపి నేతలతో నిరసన నినాదాల కార్యక్రమం చేపట్టారు. ఎంపిడివో కార్యాలయంలో వున్న అధికారులతో మాట్లాడారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ ఒట్టూరు గ్రామానికి చెందిన నాగూర్‌కు వస్తున్న పెన్షన్‌ను ఎందుకు నిలుపుదల చేశారని మాలేపాటి అధికారులను నిలదీశారు. అర్హులైన లబ్దిదారులకు పెన్షన్లు ఎందుకు తీసివేస్తున్నారో చెప్పాలని అధికారులను ఆయన ప్రశ్నించారు. టెక్నికల్ ప్రాబ్లమ్ అని చెబుతూ నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని మాలేపాటి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం రోజుకి నిలుపుదల చేసిన పెన్షన్ తిరిగి ఇవ్వకపోతే తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరికలు చేశారు. అధికారులు వైసిపి నేతల వత్తిడులకు తలొగ్గి పెన్షన్లు తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'సోమవారం అందరితో వస్తా నిలిపిన పెన్షన్ తిరిగి ఇచ్చినట్లు చెప్పాలని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, మొగిలి కల్లయ్య, శానం హరి, దేవకుమార్ మాదిగ, ఎస్.కె.మస్తాన్, గొట్టిపాటి రాము, తదితర టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరటకోళ్లు పంపిణీ



**కలువాయి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కలువాయిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు పొదుపు సంఘాల సభ్యులకు రైతులకు ప్రభుత్వం అందించిన పెరటి కోళ్లను సంబంధిత అధికారులు పంపిణీ చేశారు. యూనిట్ 3 వేలా 5వందల రూపాయాలు వంతున వంద యూనిట్లను లబ్దిదారులకు అందజేశారు. గోరంత పెట్టుబడితో కొండంత ఆదాయంపెరటకోళ్ల పెంప కం ద్వారా లబ్దిదారులకు ప్రభుత్వం అందించడం జరిగిందని ఏపిఎం స్రవంతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, డిఎర్‌డిఎ అధికారి చంద్రశేఖర్, చింతలాత్మకూరు పశువైద్యులుగంగాధర్, సిసిలు గోపాల్, వెంకటేశ్వర్లు, విజయా, వెలుగు సిబ్బంది, పాల్గొన్నారు.

## ముస్తాఫా కాన్ఫెరెన్స్‌కు ముస్లిం నేతల ఆహ్వానం



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కావలి వెంగళరావునగర్‌లోని షానే ముస్తాఫా కాన్ఫెరెన్స్‌కు రావాలని ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. కావలి ఎమ్మెల్యే నివాసానికి శనివారం ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు వెళ్లి షానే ముస్తాఫా కాన్ఫెరెన్స్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొనాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## గృహ నిర్మాణ పనులు పరిశీలన



**సైదాపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవరవేమూరు గ్రామంలో గ్రామీణ్ పథకం కింద నిర్మిస్తున్న గృహాలను ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం హౌసింగ్‌డే నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశాలిచ్చారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి శ్రావణ్‌కుమార్, హౌసింగ్ ఏఈ భాస్కర్‌రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు రక్తదానం




**వరికుంటపాడు, ఫిబ్రవరి 4 , ప్రభాతవార్త :**ఉద్యోగమే కాదు ,సమాజ సేవలో తాము ముందుంటామంటూ సచివాలయ ఉద్యోగులు రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. మండలంలోని వేంపాడు సచివాలయ పరిధిలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు రెడ్‌క్రాస్ సౌజన్యంతో మండలంలోని సచివాలయ ఉద్యోగులు ,గ్రామంలోని యువకులు కలిసి సుమారు 50 యూనిట్లను రక్తదానం చేసి ప్రజలలో రక్తదానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సిబ్బంది మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేయడం కోసం సచివాలయ సిబ్బంది ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. రక్తదానం చేయడం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చునీ ,కాబట్టి ప్రతి ఒక్కరూ తరుచు రక్తదానం చేయాలనీ కోరారు. రక్తం ఇవ్వడం వలన ఎలాంటి నష్టం ఉండదని అవగాహన కల్పించారు. అనంతరం రక్తదానం చేసిన సచివాలయ సిబ్బంది, యువకులను రెడ్‌క్రాస్ సంస్థ శాలువ లతో సన్మానించి ,సర్టిఫికెట్‌లను అందించారు. ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది మహేష్, మురళికృష్ణ, సతీష్, పవన్‌కళ్యాణ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మౌలాలి, సురేష్, మల్లికార్జున, రమేష్, కొండపనాయుడు, జనవిజ్ఞాన వేదిక సభ్యులు చెన్నకేశవులు ,చలం తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళతో మహిళలకు ఉపాధి



**చేజర్ల, ఫిబ్రవరి4ప్రభాతవార్త:** పెరటికోళ్ళ పెంపకం ద్వారా మహిళలకు మరింత ఉపాది పెరుగుతుందని చేజర్ల మండలాధ్యక్షురాలు బాలిరెడ్డి రమాదేవి పేర్కొన్నారు. శనివారం చేజర్ల వైఎసఆర్ క్రాంతిపథకం కార్యాల యంలో పొదుపు సంఘాలకు కో ళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా ఎదుగు దలకోసం , కుటీరపరిశ్రమలాగా ఉండేందుకు ప్రభుత్వం పెరటికోళ్ళను పంపిణీ చేసిందన్నారు . సాధారణ పనులతోపాటు కోళ్ళను పెంచుకోవడం వలన మరింత ఉపాది మెరుగయ్యే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం మండలంలో వందయూనిట్ల కోళ్ళను పంపిణీ చేశామని ఆమె తెలిపారు. ఒక్కొ యూనిట్ ఖరీదు 3500రూపాయలన్నారు .ఈ కోళ్ళ పెంపకానికి దాణా, మందుల కిట్‌లను అందజేస్తున్నామన్నారు. పొదుపు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణ, వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, చేజర్ల పిఎసిఎస్ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, వైసిపి నాయకులు పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, ఐబి ఏపిఎం చిన్నయ్య, చేజర్ల ఏపిఎం సుజన, సిసిలు , విఒఎలు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌కు రాఖీ కట్టిన శ్రీదేవి చౌదరి



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కావలి వాసి తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి శనివారం పాల్గొన్నారు. వంద కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీదేవి చౌదరి నారా లోకేష్‌కు రాఖీ కట్టారు. ఆయనతో పాటు పాదయాత్రలో నడిచారు. నారా లోకేష్‌కు తిరుగులేదంటూ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతమవుతుందని ఆమె తెలిపారు. నారా లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, వరలక్ష్మి, టిడిపి కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో వాహనాల తనిఖీలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి4ప్రభాతవార్త:**వాహనాల కొనుగోలుపై ఉండే శ్రద్ధ నిబంధనల పాటింపులపై కూడా ఉండాలంటూ ఆత్మకూరు ఎస్ఐ శివశంకర్‌రావ్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని బైపాస్‌రోడ్డు ప్రాంతంలో ఎస్ఐ వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని ద్విచక్రవాహనాలను పరిశీలించి నిబంధనలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను కొనుగోలు చేసి వాటిపై ప్రయాణించే వారు కొద్దిపాటి సమయం వెచ్చించి సరైన పత్రాలు ఎప్పుడూ వాహనంలో ఉండేలా చూడాలన్నారు. హెల్మెట్‌ను ధరించి ద్విచక్రవాహనాలను నపడాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్స్ పాల్గొన్నారు .

## సచివాలయం పరిశీలన



**సైదాపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవరవేమూరు, కలిచేడు గ్రామాల్లో ఉన్న సచివాలయాలను ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం దేవర వేమూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.

## నేడు మండల సమావేశం

**చేజర్ల, ఫిబ్రవరి4ప్రభాతవార్త:**చేజర్ల మండల కార్యాలయంలో ఆదివారం మండల సమావేశం నిర్వహిస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయ సిబ్బంది తెలిపారు . నియోజకవర్గ పరిశీలకులు గురుమోహన్, వాలంటీర్లు , సచివాలయ గృహసారధులతో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు , గృహసారధులు కార్యక్రమానికి హాజరు కావాలని వారు తెలిపారు .

## కంటి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కంటిఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ నేత్రవైద్యురాలు డా॥ బి.లౌఖ్య అన్నారు. ఒంగోలు స్మార్ట్ విజన్ ఐహాస్పటల్ అండ్ లేజర్ సెంటర్ నిర్వాహకులు నేత్ర వైద్య నిపుణు లు డా॥ బి.నాగమా ధురి ఆధ్వ ర్యంలో ఆమె శనివా రం మాలకొండ ఆలయ పరిధిలో ఆర్ఎంపీ డాక్టర్ సిహెచ్ ఏడుకొండలు ఆధ్వర ్యంలో నిర్వహిస్తున్న వైద్యకేంద్రంలో ఆమె ప్రత్యేక అతిథిగా పాల్గొని పలువురుకి వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవశరీరంలో కంటికి కీలకపాత్ర ఉందన్నారు. ప్రపంచసుందరాన్ని చూడగలిగే అవకాశం నేత్రాలకే ఉందన్నారు. అటువంటి కళ్లను ఆరోగ్యకరంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యకేంద్ర నిర్వహకులు సిహెచ్.ఏడుకొండలు, సహాయకులు శ్రీనివాసులు, వైసీపీ నేత బాపతు మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ వెంకట రమణను సత్కరించిన సింహపురి సంస్కృతి సమాఖ్య



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కావలి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకట రమణను శనివారం సింహపురి సంస్కృతి సమాఖ్య సభ్యులు దుశ్శాలువాతో సత్కరించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఈ సమాఖ్య వ్యవస్థాపక కార్యదర్శి ప్రముఖ ఇంద్రజాల కులు జి.రాంజి మాట్లాడారు. గత నెల 24వ తేది నెల్లూరు టౌన్ హాలులో జరిగిన తమ సంస్థ 27వ వార్షికోత్సవ సంక్రాంతి పురస్కార కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ అనివార్య కారణాల వల్ల పాల్గొనలేదని తెలిపారు. అందుచేత కావలికి వచ్చి ఈ పురస్కారాన్ని ఆయనకు అందజేయడం జరిగిందన్నారు. డిఎస్పీ వెంకట రమణకు కళలపై మక్కువ ఎక్కువన్నారు. జానపద కళాకారులను ప్రోత్సహించే వారన్నారు. గత 20 సంవత్సరాల నుండి తమ సంస్థకు డిఎస్పీ ప్యాట్రన్‌గా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింహపురి సంస్కృతి సమాఖ్య సభ్యులు డాకారపు రవిప్రకాష్, వి.శ్రీనాథ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళ ఆశ చూపి పేదల దగ్గర డబ్బులు దండుతారా



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త;** ఇళ్ళ ఆశ చూపి పేదల దగ్గర డబ్బులు దండుతారా అంటూ సచివాలయ సిబ్బందిపై టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానా యుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావలి పట్టణ వైకుంఠపురంలోని 38వ వార్డు సచివాలయానికి టిడిపి నేతలు, కార్యకర్తలతో మాలేపాటి వెళ్లారు. గృహ నిర్మాణం కోసం పేదల నుంచి లంచాలు తీసుకుంటారా అని ఆయన సిబ్బందిని నిలదీశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇప్పటికి లబ్దిదారుల ఇంటి నిర్మాణం చేపట్టకుండా డబ్బులు ఎలా తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. మాయమాటలతో పేద ప్రజల వద్ద వుండే సొమ్ముని దోచుకోవడం ఒక్క వైసిపి ప్రభుత్వానికే చెల్లిందంటూ దుయ్యబట్టారు. సకాలంలో ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వలేని దుస్థితిలో పాలకులు, అధికారులు వున్నారని ఆయన మండిపడ్డారు. సోమవారం నాటికి లబ్దిదారులైన వారికి తిరిగి డబ్బులు చెల్లించాలని లేకపోతే టిడిపి ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని సచివాలయ సిబ్బందిని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంది...ప్రజల్లో భయాన్ని పోగడతాం



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలో సచివాలయ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుందని, వార్డుల్లో వైసిపి నాయకులు అంటే ప్రజలు భయపడుతున్నారని కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి దుయ్యబట్టారు. ప్రజల్లో వున్న భయాన్ని పోగొడతామని, సంక్షేమ ఫలాలు ఎలా నిలిపివేస్తారో చూస్తామని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణ 38వ వార్డులో శనివారం ఇంటింటికి టిడిపి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ వార్డులో ప్రజల సమస్యల్ని తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్దిని, సంక్షేమ ఫలాల పంపిణీపై ప్రజలకు వివరించారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం శ్రమిస్తున్న నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన




**బిట్రగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** సమాజంలో ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి వుండాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్గించారు. పాలనా సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని దీనిని పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పరిపాలనలో పారదర్శకత ఏర్పడి అవినీతి నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 నుండి అమలులోకి వచ్చిందని అయితే దీనిపై సరైన అవగాహన లేదని తెలిపారు. కాంద్ర సతీష్‌నాయుడు యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, జయంపు కనకయ్య, బాలశైలజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు,ఫిబ్రవరి 4ప్రభాతవార్త :** కావలి డివిజన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని డీఎల్‌పీవో ఆదినారాయణ తెలిపారు. కోవూరు గ్రామ పంచాయతీ కారానయలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలాఖరులోగా నూరుశాతం పన్నులు వసూలు కావాలని , ఆదిశగా పంచాయతీ కార్యర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అభివృద్ధికి సహకరించి ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. చెత్త నుంచి సంపద కేంద్రాలు ఉన్న పంచాయతీలు ఎరువుల తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## ఫేస్ యాప్‌తో తంటాలు



**కోవూరు,ఫిబ్రవరి 4ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి అన్ని ప్రభుత్వ కారాయలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా ఫేస్ యాప్‌లో అటెండెన్స్ వేయాలని ఆదేశాలు ఇవ్వడం విధితమే. అయితే కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆశించిన నెట్ పనిచేయకపోవడంతో ఫేస్ యాప్‌లో అటెండెన్స్ వేసేందుకు ఉద్యోగులు తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఫేస్ యాప్ కారణంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగస్తులతో కళకళలాడుతున్నాయి. కొంతమంది ఉద్యోగస్తులు ఈ ఫేస్ యాప్‌తో ఇబ్బందులు పడుతున్నా తప్పనిసరి కావడంతో కార్యాలయాల బయటకు వచ్చి తంటాలు పడుతూ అటెండెన్స్ వేయడం గమనార్హం.

## సంక్షేమపధకాలపై గడగడపకు సర్వే చేసిన నాయకులు



**బుచ్చి ఫిబ్రవరి 4ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్ నేతృత్వంలో సంక్షేమపధకాలపై గడగడపకు వెళ్లి సర్వే నిర్వహించారు.11వ తేది పెనుబల్లి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమా ర్‌రెడ్డి గడగ డపకు కార్యక్రమాన్ని రానున్న నేపద్యంలో ముందుగానే వీరు గ్రామంలో గడగడపకు సచివాలయ సిబ్బం ది,వాలింటర్లతో కలిసి వెళ్లి ప్రజలకు సంక్షేమపధకాలు అందుతు న్నాయా లేదా అని సర్వే నిర్వ హించారు.ఎవ్వరికైనా ఏదైనా సమస్యలు వుంటే తెలుసుకుని 11 వ తేదిలోపు వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించడం లేదంటే ఆరోజు ఈవిషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వేళ్లేందుకు ముందుగాను వినూత్న తరహాలో గడగడపకు సర్వే కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈకార్యక్రమంలో సెక్రటరీ శ్వేత,సచి వాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## రాయపేటలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి



**అల్లూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని రాయపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీద గిరిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొందరికే పరిమితమవుతున్నాయని తెలిపారు. మన ప్రభుత్వం రాగానే అందరికి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బుర్లా కృష్ణారెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట చైతన్య, దుత్తా వెంకయ్య, బిట్రగుంట వెంకట రమణారెడ్డి, కావలి జగన్మోహన్‌రావు, చెంతాటి రాజశేఖర్‌బాబు, అరగల రమణయ్య, బండి శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐ కాంతి కుమార్ సేవల పట్ల అభినందలు



**రాపూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** మండలంలోని ఏపూరు గ్రామ సమీపంలో జాతియ రహదారి 565 పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలోరాపూరు ఎస్ఐ కాంతి కుమార్ నిర్వహించిన విధుల పట్ల మండలంలోని ప్రజల నుండి అభినందలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ప్రమాదంలో తండ్రి,కూతురు సంఘటనా స్థలంలోనే మృతి చెందగా కుమారుదు తీవ్ర గాయాలతో వున్నాడు.ప్రమాదం విషయం తెలుసుకున్న ఎస్ఐ కాంతి కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని తానే స్వయంగా మృతదేహాలను రోడ్డు కింద నుండి పైకి తీసుకుని రావడం, అలాగే తీవ్రగాయాల పాలైన చిన్నారిని వెంటనే ఆసుపత్రికి తరలించడంపట్ల విధులలో ఆయన కనపరిచిన అంకిత భావంతోపాటు,మానవతా కోణంలో మృతదే హాలను ఆయనే రోడ్డుపైకి చేర్చడం పట్ల మండలంలోని పలువరు ఎస్ఐ కాంతి కుమార్ సేవలను అభినందిస్తున్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి వెంటే మేకపాటి కుటుంబం



**కలిగిరి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త;** ఉదయగిరి నియోజక వర్గంలో ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేయాలని చూసినా మేకపాటి కుటుంభం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డివెంటే నడు స్తుందని ఈ రెండు కటుంభాల భంధాల్ని ఎవ్వరూ విడదీయ లేరని కలిగిరి మండల వైసిపి కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి,కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డిలు తెలిపారు. శనివారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో మేకపాటి కుటుభంపై అనేకమంది అనేక పుకార్లు పుట్టిస్తున్నా రన్నారు. అవన్నీ నీటి బుడగల్లా తేలి పోతాయన్నారు.మండలానికి ఒకరిద్దరు గ్రూపులు కట్టినా ఎన్నికల నాటికి అందరూ మేకపాటి గూటికి చేరా ల్సిం దేనన్నారు. 2024లో వైసిపి అభ్యర్థి కూడా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డేననే విషయం ప్రతిఒక్కరూ గుర్తు పెట్టుకోవాల న్నారు.మరలా జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలనే మేక పాటి కల తప్పక నిజమౌతుందన్నారు. నిన్న జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కొందరు మహిళలు వచ్చి తమకు రోడ్లు వేయమని కోరగా వచ్చిన గ్రాంట్ సర్దు బాటు చేద్దాం మరలా ముఖ్యమంత్రి ప్రతి శాసన సభ్యునికీ రు. 2 కోట్లుగ్రాంటు ఇస్తారని మిగిలిన పనులు అప్పుడు పూర్తిచేస్తామని మహిళలతో చెప్పడం జరిగిందన్నారు.అంతేతప్ప ఎక్కడా ప్రభుత్వానికి చెడ్డపేరుతెచ్చే పనులు మేకపాటి కుటుభం చేయదన్న విషయం ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ దాతృత్వం అభినందనీయం




**ఉదయగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని స్టేట్‌పేట్‌లోని సెయింట్‌మార్క్స్ చిల్డ్రన్ హోంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆదర్వర్యంలో పిల్లలకు బ్యాగులు,దుప్పట్లు,రిఫ్రిజిరేటర్ ,10 సిలింగ్‌ప్యాన్లు, బహుకరించారు. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు కరంతుల్లా వీటినిబహుకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల విద్యాశాఖాధికారి మస్తాన్‌వలి,ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతు కరంతుల్లా దాతృత్వం అభినందనీయమని ప్రశంసించారు. చి ల్డ్రన్ హోం నిర్వాహకులను వారు ప్రత్యేక అభినందించారు. ఐటిఐ,వెటర్నరి విద్యను విద్యార్డులు అభ్యసించడంతోపాటు రబ్బీ గేంలో రాష్ట్రస్దాయిలోనేకాక, జాతీయ స్దాయికి ఎంపిక కాబడినవారు ఈస్కూల్‌లో ఉండడం అభినంద నీయమని అన్నారు.ఈకార్యక్రమంలో అశోక్ కుమార్, విద్యాసాగర్, రాజీవ్‌విక్రమ్, సందీప్,ఆశీప్,జన్నీ, ఉపాధ్యాయులు, విద్యార్డులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ కాల్ బడ్జెట్ కాదు.. గరళం కాల్ బడ్జెట్



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పార్లమెం టులో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ అమృత్ కాల్ కాదు, గరళం కాల్ బడ్జెట్ మాదిరి ఉందని ఇండియన్ నేషనల్ లీగ్ పార్టీ రాష్ట్ర అధ్య క్షులు సయ్యద్ సమీ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు లోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 45 లక్షల 3వేల 97 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మోదీ ప్రభుత్వం దేశంలో దాదాపు 2011 జనాభా లెక్కల ప్రకారం 20 శాతం ఉన్న మైనారిటీ వర్గాలకు కేవలం రూ. 3097 కోట్లు కేటాయించడం మై నారిటీల పట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందని తెలి పారు. జాతీయ స్థాయిలో 29 రాష్ట్రాల్లో 8 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్నమైనార్టీలకు ఒక రాష్ట్రం మైనారిటీలకు కేటాయించే బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం మైనారిటీలకు కేటాయించడం దానాని అమృత్ కాల్ బడ్జెట్‌గా నామకరణం చేయడం, ఏడుగురు మహర్షులు, కశ్యపుడు, అత్రి,భరద్వాజుడు, విశ్వామిత్రుడు,గౌతముడు, వశిష్టుడు, జమదగ్నిల మార్గం అని అభివర్ణించు కోవడం సప్తఋషుల మార్గం – అమృత కాలం లక్ష్యం అనడం అర్థరహితమన్నారు. బీజేపీ జాతీయ సమావేశంలో ముస్లింలకు దగ్గర కావాలని పిలుపు ఇచ్చిన నరేంద్ర మోదీ ఒకరికి గరళం, ఒకరికి అమృతం అనే ద్వంద విధానాల ద్వారా మైనారిటీ వర్గాలను దగ్గర చేసుకోలేరని అమృత్ కాల్‌కు పునాది వేయాలంటే అందరికీ సమన్యాయం చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మనపౌండేషన్ వారి చే కంప్యూటర్ బహుకరణ




**ఉదయగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో బాలాజీనగర్ నందు నూతనంగా ప్రారంభించిన ఐక్యఉపాధ్యాయ పెడరేషన్ కార్యాలయానికి మన పౌండేషన్ ఛైర్మన్ మన్నెటి వెంకటరెడ్డి కంప్యూటర్ బహుకరించారు. శనివారం సాయంత్రం యుటిఎప్ మండలస్దాయి నాయకులతో ఉపాధ్యాయులతో కలిసి ఆయన కంప్యూటర్ ప్రారంభించారు.ఎన్నో సంవత్సరాలుగా నిష్పక్షపాతంగా ఉపాధ్యాయుల సమస్యలపట్ల నిరంతరం పోరాటం కొనసాగిస్తున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ను ఆయన అభినందించారు.భవిష్యత్తులో ఎలాంటి సహకారం కావాలన్నా మనపౌండేషన్ అందుబాటులో ఉంటుందని అండదండగా ఉంటుందని అన్నారు. అనంతరంఉపాధ్యాయులు మన్నెటి వెంకటరెడ్డిని శాలువాల పూలమాలలతో సత్కరించారు.ఈకార్యక్రమంలో పెడరేషన్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి 60 వేల అందజేత



**బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని రామచంద్రాపురంలో పేరం నరసమ్మకి ముఖ్యమంత్రి సహాయనిధి 60 వేలు మంజూరు కాగా కౌన్సిలర్ సిహెచ్ శ్రీదేవి,వైసిపి నాయకులు పెంచలయ్య,రామచంద్రారెడ్డి వారికి అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపల్ పాఠశాలలో రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక మూలాపేటలోని ఈఎస్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం రోడ్డు భద్రతా చర్యల కార్యక్రమాలపై పాఠశాలల పిల్లలతో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు హెల్మెట్ ధరించడం, రోడ్డు భద్రతా చర్యలు, హెల్ప్ లైన్ నెంబర్లు, ఆహార నాణ్యతాలపై పలు సూచనలు చేశారు. భద్రతపై కొన్ని అంశాలపైన సదస్సు, అలాగే అవగాహనా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నబజారు పోలీసుస్టేషన్ ఏఎస్ఐలు సుబ్బరాజు, శివపార్వతి, ప్రధానోపాధ్యాయులు, పీఈటీ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వలంటీర్లు, డబ్ల్యూఎంఎస్‌కేఎస్‌లు వరలక్ష్మమ్మ, జ్యోతి, స్వర్ణ, శ్రీలక్ష్మీ, సుమతి, సుమతి, అష్మ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ పంచాయితీ కార్యాలయము, లేగుంటపాడు**

కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2023 **టెండరు ప్రకటన** తేది 04.02.2023

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం,లేగుంటపాడు గ్రామ పంచాయితీ 2023-24 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన కార్మికులను సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరులో పాల్గొనదలచినవారు తేది 14.02.2023 మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు స్వీకరించబడును.సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో చూపిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలుచేయవలెను.ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయం పనిచేయువేళలలో సంప్రదించగలరు.

| వ.నెం. | టెండరు వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది 01.04.2023 నుండి 31.03.2024 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం (2) ఇద్దరును, మంచి నీటి సరఫరా నిర్వహణ స్కీము పనులను చేయుటకు (2)ఇద్దరును మొత్తం నలుగురు(4)నునెలసరి వేతనముతో పనిచేయుటకు ఒకనెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగరు. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt.27.03. 1999 మరియు GO MS NO.57, Dt.13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను. | 2000.00 |

సం/- యం.అశోక్ కుమార్, పంచాయితీ కార్యదర్శి, లేగుంటపాడు గ్రామ పంచాయితీ.

## గుండెజబ్బుల పట్ల అవగాహన కలిగి ఉండాలి




**వింజమూరు,ఫిబ్రవరి4ప్రభాతవార్త:** వింజమూరులోని డాక్టర్ మాశిలామణి హాస్పెటల్లో శనివారం మెడికోవర్ సూపర్‌స్పెషాల్టీ హాస్పెటల్ ఆధ్వర్యం లో గుండెజబ్బుల పట్ల ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించారు. ఈశిబిరంలో ముఖ్య అతిథిలుగా కార్డియాలజిస్ట్ డాక్టర్ జయరాం, చిన్నపిల్లల వైద్యుని పుణులు డాక్టర్ మాశిలామణిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ జయరాం మాట్లాడుతూ మనిషి జీవితంలో అతి ముఖ్యమైన అవయవం గుండె అని కావున గుండె జబ్బుపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొనివారి జీవన శైలిని తగిన విధంగా మార్చుకోవాలన్నారు. గుండెజబ్బులు రాకుండా ముందస్తుగా ప్రతి రోజూ వ్యాయామం చేయాలని , వ్యాయామం అనేది మనం చేసే పనిలో భాగం కావాలన్నారు. చేసేపనిలో శారీరక శ్రమ కూడా భాగం చేసుకోవాలన్నారు. స్థూలకాయాన్ని తగ్గించుకోవాలన్నారు. గుండె జబ్బు రావడానికి కారణం రక్తనాళాలు పనిచేయకపోవడమేనన్నారు. పొగత్రాగేవారిలో ఈజబ్బు ఎక్కువగా వస్తుందన్నారు. పొగాకులో ఉండే నికోటిన్ రక్తనాళాలను సంకోచించేట్లు చేస్తుందన్నారు. ఈ నికోటిన్ రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టేలా చేస్తుందన్నారు. దాంతో గుండె కొట్టుకోవడం తగ్గుతుందన్నారు. పొగాకులో ఉండే ఫ్రీరాడికల్స్ రక్తనాళాల లోపలిపొరను దెబ్బతీస్తుందన్నారు. ఆ ప్రదేశంలో ప్రాఫిట్స్ ప్లెక్స్‌లు ఏర్పడే ప్రమాదం ఉం దన్నారు . మద్యంపానం వలన కూడా ఎక్కువ ప్రమాదమన్నారు.ఎక్కువ శారీరక శ్రమలేని వ్యక్తుల రక్తంలో కొలస్ట్రాల్ శాతం ఎక్కువగా ఉన్నందువలన గుండెజబ్బులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అధిక బరువు, మ ధుమేహ వ్యాధి ఉన్నవారిలో ఈ జబ్బు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు .అధిక చక్కెర, మాం సాహారం, నూనె, నెయ్యి తదితర కొవ్వు పదార్థాలు వలన ప్రమాదమన్నారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి వైద్యపరిక్షలు చేయించుకుంటూ వైద్యుల సహాలు పొందాలన్నారు. అనంతరం డాక్టర్ మాశిలామణి మా ట్లాడుతూ ప్రస్తుతం జీవనశైలిలో వచ్చిన విధానాలతో అనేక రకాల వ్యాధులతో ప్రజలు రోగాల బారిన పడు తున్నారన్నారు. ప్రస్తుతం క్యానర్ రోగులు పెరిగిపోవడం ఆందోళనకరమైన విషయమన్నారు. దీనంతటికి కారణం ఆహారపు అలవాట్లు, మనం ఆరోగ్యంపై చూపే నిర్లక్ష్యమన్నారు. క్యాన్సర్‌ను మొదటిదశలో గుర్తిస్తే నయం చేసే అవకాశం ఉంటుందన్నారు. రెండు,మూడు దశల్లో అయితే కష్టతరమవుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం ఆకస్మిక మరణాలకు గుండెతోనే ఆందోళన చెందాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. మానసిక వత్తిడి దరిచేరనీయరాదన్నారు. గుండెపోటు అంటే గుండె కండరానికి అందాల్సిన రక్తం అందకపోవడం, గుండెకు రక్తాన్ని అందించే రక్తనాళాలు మూసుకుపోతే గుండె కండరానికి రక్తసరఫరా నిలిచిపోయి రక్తంద్వారా అందాల్సిన ఆక్సిజన్, పోషకాలు అందకపోవడంతో గుండె పోటు వస్తుందన్నారు. మానసిక వత్తిడిని తగ్గించుకుంటే గుండెసమస్యలను దూరం పెట్టవచ్చన్నారు. మాన సిక వత్తిడి వలన చాతీనొప్పి, హృదయస్పందనలు పెరుగుతాయన్నారు. మద్యం, ధూమపానం వలన గుండె జబ్బులు వస్తాయన్నారు .వీటికి దూరంగా ఉండాలన్నారు మెడికోవర్ పిఆర్ఒ పి.రాజశేఖర్, సిబ్బంది , స్థానిక వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు .

## ఈవ్‌టీజింగ్‌కు దూరంగా వుండండి



**కొండాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ఈవ్ టీజింగ్‌కు దూరంగా వుండాలని కొండాపురం ఎస్ఐ ఖాజావలి విద్యార్థులకు సూచించారు. కొండాపురం మండలంలోని గొట్టిగుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ఆన్లైన్ మోసాలు, శారీర సౌస్టవం ఆటలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమని అయితే ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. అలాగే చదువుతో పాటు ఆటల్లో కూడా ముందంజలో వుండటం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక సౌస్టవం కలుగుతాయన్నారు. మద్యపానం, దూమపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా వుండాలన్నారు. అనంతరం మైదానంలో విద్యార్థులతో కలిసి ఎస్ఐ వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లౌకిక భారత సభను జయప్రదం చేయాలి




**కావలి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** స్వాతంత్ర అమరవీరుల స్ఫూర్తితో ఈ నెల 8వ తేదిన నెల్లూరు నగరంలో జరిగే లౌకిక భారత సభకు విద్యార్థిని, విద్యార్థులు భారీ స్థాయిలో హాజరై జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు యం.సునీల్ పిలుపునిచ్చారు. కావలి జవహర్ భారతి కళాశాలలో శనివారం సభకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశం సర్వనాశనమైందని దుయ్యబట్టారు. విద్య, వైద్యం అంగడిలో సరుకులు లాగా కొనుక్కోవాల్సి వచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం చేసే మతవిద్వేషాలను విద్యార్థిని, విద్యార్థులు పోరాటాల ద్వారా ఎదుర్కోవాలని కోరారు. బిజెపి చేసే తప్పుడు ప్రచారాలను. నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకించాలన్నారు. మహిళలపై జరిగే హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. అందుకోసమే ఈ సభ ఉపయోగపడుతుందని తెలిపారు. కావలి నియోజకవర్గ పిడిఎస్‌యు ఇన్‌చార్జ్ యం.శ్రావణ్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువును దూరం చేసే చట్టాలను తీసుకువస్తుందన్నారు.హిందూ, ముస్లింల మధ్య మతకలహాలు సృష్టించి జైశ్రీరాం అనాలని దేశంలో రాముడే దేవుడు అంటూ హిందూ మతోన్మాదాన్ని రుద్దుతుందన్నారు. అందువల్ల దేశంలో విద్యార్థులను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. నెల్లూరులో జరిగే సభకు విద్యార్థులు తరలిరావాలని కోరారు పిడిఎస్‌యు నాయకులు నవీన్, ప్రవీణ్, వెంకటేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్‌రోడ్డు పరిశీలించిన కౌన్సిలర్లు



**బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో శాంతి నగర్‌లో 8 వవార్డు సిమెంట్‌రోడ్డు పనులను 8 వవార్డు కౌన్సిలర్ పఠాన్ నస్రీన్,9 వవార్డు కౌన్సిలర్ యరటపల్లి శివ కుమార్‌రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతుకోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వారు తెలిపారు.రానున్న రోజులలో 8,9 వార్డులలో ఎమ్మెల్యే సహ కారంతో మరిన్నో చేయనున్నట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యేకి వారు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఈరోడ్డు నిర్మాణం వల్ల ప్రజలకు రాకపోకలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు పఠాన్ మహబూబాషా,దస్తగిరి,సాయికుమార్, తదితరులున్నారు.

## మార్కెట్‌లో పరిసరాలు శుభ్రంగా లేకపోతే జరిమానా విధిస్తాం



**బిట్రగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** బోగోలు పంచాయతీలోని మాంసపు మార్కెట్, కూరగాయల మార్కెట్‌లలో వ్యర్ధ పదార్ధాలు దూరంగా వుంచాలని పరిశుభ్రంగా లేకపోతే జరిమానాలు విధిస్తామని మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి హెచ్చరించారు. బోగోలులోని మాంసపు విక్రయాల దుకాణాలను, కూరగాయల దుకాణాలను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యర్ధపదార్ధాలు ఎక్కడపడితే అక్కడ వదిలివేయడంతో పందులు విచ్చలవిడిగా సంచరిస్తాయని కుళ్లిన వ్యర్ధపదార్ధాల వల్ల మార్కెట్‌కు వచ్చే వినియోగదారులకు అసౌకర్యంగాను, అంటువ్యాధులు వచ్చేందుకు కారణమవుతాయన్నారు. అనంతరం బజారు సెంటర్లలోని దుకాణ యజమానులకు తప్పనిసరిగా దుకాణాలు నడిపే వారందరు పంచాయతీకి పన్ను చెల్లించాలని సూచించారు. బోగోలు గిరిజన కాలనీని కూడా ఆమె సందర్శించి పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగాది నాటికి లక్ష్యాలు పూర్తికావాలి



**కోవూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లోని గృహాలు ఉగాది నాటికి ఇచ్చిన లక్ష్యాలు పూర్తికావాలని , ఆ దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని మండల ప్రత్యేకాధికారి , పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మారుతీ ప్రసాద్ అన్నారు. కోవూరు మండలం నారునత గుమ్మలదిబ్బ జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారికి ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం చేసుకోకపోతే అటువంటి వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. లబ్దిదారులు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులతోనూ, సచివాలయ ఉద్యోగులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, లబ్దిదారులు ఉన్నారు.

## సొసైటీ చైర్మన్ల పదవీ కాలం పొడిగింపు



**కోవూరు, ఫిబ్రవరి 4ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్‌గా రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి పదవీ కాలం మరో 6 నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నుంచి శనివారం సొసైటీకి ఆదేశాలు అందాయి. ఈ మేరకు ఆయన శనివారం సంతకాలు కూడా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని రైతులకు మరింత సేవలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మల్లికార్జు న్‌రెడ్డిని మండబల పరిషత్ ఉపాధనయక్షుడు ఎస్ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పొగాకు ఉత్పత్తులతో క్యాన్సర్ వచ్చే అవకాశం




**కొండాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** పొగాకు ఉత్పత్తులతో క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువుగా వున్నాయని సాయిపేట సచివాలయం ఎఎన్‌యం సుజాత తెలిపారు. కొండాపురం మండలం సాయిపేట పంచాయతీలోని వెల్లటూరివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో శనివారం క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గుట్కాలు, పొగాకుతో తయారయ్యే పాన్‌లు, ఖైనీలు వంటి వాటిని తినకూడదన్నారు. అలాగే మద్యపానం, దూమపానం చేయకూ డదన్నారు. వీటి వల్ల క్యాన్సర్ వస్తుందన్నారు. విద్యార్థి దశ నుండే వీటికి దూరంగా వుండాలన్నారు. అలాగే తమ ఇళ్ళల్లో వున్న పెద్దవారికి ఎవరికైనా ఇటువంటి అలవాట్లు వుంటే వాటి వల్ల జరిగే అనర్ధాలను తెలియజేసి వాటిని మాన్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నగారిపాలెం ఎస్టీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం



**కావలి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయతీ ఎస్టీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం 88వ రోజు శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని గత నాలుగు సంవత్సర కాలంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మీ సమస్యలు ఏమైనా వుంటే మీ వద్దకు వచ్చే వాలంటీర్లకు గానీ మీకు దగ్గరలో వున్న సచివాలయంలో కానీ తెలియజేయాలన్నారు. ఏదైనా పెద్ద సమస్య అయితే నా వద్దకు తీసుకువస్తే మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సియం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులకు నీళ్ల ఇబ్బంది లేకుండా చేసి పంటలు పండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ రావడం వల్ల ఇక్కడి మత్స్యకారులకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వమన్నారు. జగన్మోహన్‌రెడ్డి చెప్పినట్లు 175కు 175 సీట్లు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, వైసిపి నాయకులు కొమరగిరి రాజు, కిషోర్, కోటయ్య, చిట్టిబాబులు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణ.. ప్రారంభమైన ఉత్సవాలు



**కోవూరు, ఫిబ్రవరి 4ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి దేవస్థానంలో శనివారం ధ్వజారోహణ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ అర్చకులు కొండూరి నమ:శివాయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఏ. శ్రీహరి, లక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామోత్సవం

**ఇనమడుగు( కోవూరు), ఫిబ్రవరి 4ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనారుషి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు పులివాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇనదుగు గ్రామంలోని అన్ని పురవీధుల్లో ఈ గ్రామోత్సవం కార్యక్రమం వైభవంగా సాగింది. ఈ పులివాహన సేవ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కడివేటి సుబ్బారెడ్డి, కామేశ్వరమ్మ జ్ఞాపకార్థం పొన్నవోలు సుధీర్‌రెడ్డి, మంజులమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి



**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం** క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్, సీనియర్ ఆంకాలజీ వైద్యులు డాక్టర్ హరిత, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మనిభిరాంలు పేర్కొన్నారు. శనివారం నగరంలోని అపోలో ఆసుపత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఏటా ఫిబ్రవరి 4వ తేదీని క్యాన్సర్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్‌ని తొలిదశలో గుర్తిస్తే వైద్యం సులభతరం అవుతుందన్నారు. క్యాన్సర్ వ్యాధిని నియంత్రించాలంటే పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేదించాలన్నారు. మద్యం సేవించడం, వాయు కాలుష్యం, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, తదితరాలు క్యాన్సర్ దోహద కారకాలన్నారు. మనం నిత్యం తినే ఆహారంలో కాయగూరలు అధికంగా ఉండేటట్లు చూసుకోవాలని, బరువు పెరగకుండా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు వ్యాయామం తప్పనిసరిగా చేయడమే కాకుండా కాలుష్యమైన నీరు, గాలులకి దూరం ఉండాలన్నారు. ఏ చిన్న అనుమానం వచ్చినా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమన్నారు.

## మెడికవర్‌లో ఘనంగా క్యాన్సర్ దినోత్సవం



**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం** చింతారెడ్డిపాలెం సమీపంలో ఉన్న మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ వేడుకలను మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌ను జయించిన రోగులు, వారి కుటుంబసభ్యులతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్స్ ముత్తు, అవినాష్, మెడికల్ ఆంకాలజిస్ట్ రంగరామన్, శ్రీవిద్య, ప్రియ, న్యూక్లియర్ మెడిసిన్ సాయికృష్ణమోహన్, మెడికవర్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరరెడ్డి, సెంటర్ హెడ్ గణేష్‌నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ థీమ్ కేర్ గ్యాప్ అనే నినాదంతో క్యాన్సర్ గుర్తింపు, చికిత్స, నివారణలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ హైమావతి మాట్లాడుతూ కుటుంబంలో ఒకరికి క్యాన్సర్ సోకితే ఆ కుటుంబం మొత్తం మానసిక కుంగుబాటుకు లోనవుతారన్నారు. ఇలాంటి వ్యాధిపై మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందించదగ్గ విషయమన్నారు. మెడికల్ ఆంకాలజిస్ట్ రంగరామన్ మాట్లాడుతూ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని అనారోగ్యకరమైన పొగాకు ఉత్పత్తులు, ఆహారం అలవాట్లే దీనికి ప్రధాన కారణమన్నారు. రొమ్ము, ఊపిరితిత్తులు, పెద్దపేగు, పురీషనాళం, ప్రొస్టేట్ క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇది జన్యుపరంగా సోకే వ్యాధి కాదన్నారు. క్యాన్సర్ యొక్క అత్యంత సాధారణ రకాలు లుకేమియా, మెదడు, కణితులు, మూత్రపిండాలు, అతి ప్రాణాంతకమైన ఎముక కణితులు వంటివి వస్తాయన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగిఉండాలన్నారు. అలాగే 6నెలలకోకసారి పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్‌పై విజయం సాధించిన రోగులకు వారి కుటుంబసభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులతోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎంఎస్‌ఆర్ స్పాస్టిక్ సెంటర్లో శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందికి క్యాన్సర్ అవగాహన సదస్సును నిర్వహించారు. రిటైర్డ్ డీఎంహెచ్ఓ జయసింహ క్యాన్సర్ రకాలు, సంబంధిత మెడికల్ పరీక్షలు, ఆ వ్యాధి లక్షణాలు, డాక్టర్ సలహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటి సభ్యుడు దాసరి. రాజేంద్రప్రసాద్ క్యాన్సర్‌కు సంబంధించిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే క్యాన్సర్ ఆసుపత్రిలో, చైర్మన్ పి. చంద్రశేఖర్‌రెడ్డి సూచనల మేరకు అందరికి అందుబాటులో, ప్రధానంగా పేదలకు క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించి పరీక్షలు, శస్త్రచికిత్సలను చాలా జాగ్రత్తలు తీసుకుని ఆధునాతన పరికరాల ద్వారా చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే కనుగొని చికిత్స ద్వారా తేలికగా నివారించవచ్చని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపల్ గురునాదరావు, కార్యదర్శి మస్తానయ్య, ఏఓ చంద్రశేఖర్ వైద్యులు నవీన్, అక్తర్, ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## వారాహి సైకిల్ వర్షన్ రిలీజ్



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గతంలో జనసేన పార్టీ సింబల్‌ను పవన్‌కళ్యాణ్ ఫోటోను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జనసేన సైకిల్స్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసిన మాధవ్ వారాహి సైకిల్ వర్షన్‌ను జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ శనివారం నెల్లూరు నగరంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుష్ట శిక్షణకు అవతా రమెత్తిన అమ్మ వారాహి పేరుతో రాష్ట్రంలో అరాచక శక్తులను రూపుమాపేందుకు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి వాహనంపై బయలుదేరారన్నారు. అదే రంగులను ఉపయోగిస్తూ జనసేన పార్టీ సింబల్ గాజుగ్లాసుని పవన్‌కళ్యాణ్ సైకిల్‌పై ముద్రిస్తూ వారాహి సైకిల్ వర్షన్ సుధా మాధవ్ శనివారం లాంచ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. జనసేన పార్టీపై ఉన్న నమ్మకాన్ని పవన్‌కళ్యాణ్ అభిమానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇలాంటి ప్రయోగం అభినందనీయామని కొనియాడారు. ఎంతో వ్యయంతో కూడుకున్న ఈ పని దాదాపుగా ఒకసారి ఈ మోడల్ తయారు చేయాలంటే 500 సైకిళ్ల పైగా ఆర్డర్ చేయాల్సి ఉందన్నారు. జనసేన మీద పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో డబ్బు లెక్క చేయకుండా ఎటువంటి ఒత్తిడికి తలొగ్గకుండా జనసేన ముందుకు తీసుకెళుతున్న వారికి శుభాభినందనలు తెలిపారు. జనసైనికులు జనసేన మద్దతుదారులు అందరూ కూడా ఒకసారి సుబేదారుపేట నందు గల వారి సైకిల్ షాప్‌కు ఇచ్చేసి వారిని ఆదరించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల కిషోర్, ప్రశాంత్‌గౌడ్, అలేఖ్, కందర్, హేమచంద్ర యాదవ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలు, పన్నులు తగ్గించాలి



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బీజేపీ, వైసీపీ పాలనలో ప్రతి వస్తువు ధర పెరిగింది. గ్యాస్ ధర నాలుగు రెట్లు పెరిగింది. ప్రజల ఆదాయం తగ్గింది. అప్పులు, పన్నులు ఎక్కువయ్యాయని, అందువలన అధిక ధరలు, పన్నులు తగ్గించాలని, నిరుపేదల అప్పులు రద్దు చేయాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి గత తెలుగుదేశం ప్రభుత్వం, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలనలో బిల్లులు ఇవ్వలేదన్నారు. ఇండ్లు కట్టుకోవడానికి ప్రజలు వడ్డీ వ్యాపారుల దగ్గర మూడు రూపాయల వడ్డీకి అప్పు చేశారన్నారు. చేసిన అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక, బలహీన వర్గాలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. చేసేందుకు పని లేక, కడుపు నిండి తిండి లేక, ఆకలితో, అప్పులతో, పస్తులతో కాలం గడుపుతున్నారన్నారు. ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు గౌరవం, గుర్తింపు లేదన్నారు. కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వ్యాపారస్థులు, పెన్షనర్ల పరిస్థితి అధ్వానమన్నారు. ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన వేలాది డీకేటీ భూములు కోటీశ్వరులకు కట్టబెట్టడం అన్యాయమన్నారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వడంలేదన్నారు. వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులపై బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలు అధిక పన్ను పెంచడం వలన రైతులు నష్టాల్లో, కష్టాల్లో ఉన్నారన్నారు. నోట్ల రద్దు వలన ప్రజలు చేతిలో డబ్బులు లేదన్నారు. ఇందిరాగాంధీ జాతీయం చేసిన బ్యాంకులు రైతులను, మహిళలను, బలహీన వర్గాలను ఆదుకోవడంలేదన్నారు. బ్యాంకులు కోటీశ్వరులకే వేల కోట్లు అప్పులు ఇస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్పులు రాక, చదువులు ఆపేసి గ్రామాల్లో రోజుకు రూ.200 కూలీకి వెళుతున్నారన్నారు. బీఏ, ఎంబీఏలు చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ప్రైవేటు స్కూళ్లలో నెలకు రూ.3వేలకు పని చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేసే వేలాది మంది కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలన్నారు. మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని, అన్ని వర్గాల ప్రజలను ఆదుకోగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నారు. ధరలు, పన్నులు తగ్గాలంటే రైతులు, నిరుపేదల అప్పులు రద్దు కావాలంటే, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రావాలంటే, ప్రతి నిరుపేద మహిళకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

## జగనన్న సంక్షేమపథకాలు అద్భుతం



**సంగం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** సంగం మండలం మర్రిపాడు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబాయ్ మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి మేకపాటి అనన్యారెడ్డి కూడా గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసిపి నాయకులు ఎమ్మెల్యేతోపాటు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి కుమార్తె అనన్యారెడ్డికి కూడా ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమపథకాల కరపత్రాలను పంపీణి చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జగనన్న సంక్షేమపథకాలు అద్బుతమని అన్నారు. ఇంతవరకు ఇటువంటి పథకాలు ఏ రాష్ట్రంలో అమలు చేయలేదని అన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలింటర్ వ్యవస్థ జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్లు లాంటివి అని చెప్పారు. పార్టీకోసం గృహసారదులు, సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు 38 సచివాలయాల్లో 36 వేల గడపలు తిరిగినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాద్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు ముడి మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు ముడి మల్లికార్జునరెడ్డి, ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కంఠాబత్తి రఘునాదరెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, ముడిమలి ్లకార్జునరెడ్డి, మా నికల చందు, పగడాల రఘురామయ్య, రావుల ప్రసాద్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి మడగల దేవసహాయం, సొసైటీ అధ్యక్షులు ,పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, ఫణేంద్రరెడ్డి, మర్రిపాడు సర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.
ప్రత్యేక నిధులతో ఇందిరమ్మ కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ది చేస్తా

## ప్రత్యేక నిధులతో ఇందిరమ్మ కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ది చేస్తా



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ప్రత్యేక నిధులు తీసుకొచ్చి కావలి ఇందిరమ్మ కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం కావలి ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో నిర్మించిన నివాసాలను, మౌలిక వసతులను, వీధుల్ని పరిశీలించారు. ఈ కాలనీలో వుండే ప్రజలు పలు సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడ నెలకొని వున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. అనంతరం మాట్లాడారు. ఈ నెల 20వ తేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావలికి విచ్చేస్తున్నారన్నారు. గతంలో కూడా ఇందిరమ్మ కాలనీ సమస్యల్ని సియం దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ఈసారి కూడా ఈ కాలనీ సమస్యల్ని సియం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పందిటి కామరాజు, పొనుగోటి అనూరాధ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలిండియా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జెనెక్స్ విజన్ డైరెక్టర్లు



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా వారు ఆలిండియా స్థాయిలో విడుదల చేసిన సీఎంఎ, క్యాట్ ఫలితాలలో జెనెక్స్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని ఆ సంస్థ విద్యాసంస్థ డైరెక్టర్ ఎన్. వెంగళరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాట్ పరీక్షలో చందన ఆలిండియా స్థాయిలో 190 మార్కులతో ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. సీఎంఎలో ఎస్పీ యాసిర్ అహ్మద్ 292మార్కులు, ఐ. శివప్రణతి 260, బి.వి. కౌశిక్ సాయిరెడ్డి 247, ఎం. పూర్ణసాయినాయక్ 234 మార్కులతో పలువురు ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో డైరెక్టర్ పి. కొండలరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.